నారాయణ విద్యా సంస్థ రూ.2.5 కోట్ల విరాళం

సిటీబ్యూరో, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ) : భారీ వర్షాలతో నిరాశ్రయులైన తెలంగాణ ప్రజలకు చేయూతనివ్వడంలో భాగంగా నారాయణ విద్యాసంస్థలు సీఎం సహాయ నిధికి రూ. 2.5 కోట్ల విరాళం ప్రకటించింది. మేనేజింగ్ డైరెక్టర్లు పునీత్ కొత్తప, సింధూర నారాయణ, శరణి నారాయణ చెక్కును బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు.

కుమార్తెను పాఠశాలలో దింపి వస్తుండగా..

లారీ ఢీకొని మహిళ మృతి

ఉప్పల్, సెప్టెంబర్ 18 : కుమార్తెను పాఠశాల వద్ద దించి, ఇంటికి తిరిగి వస్తున్న తల్లి రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఈ ఘటన నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నల్లకుంట ప్రాంతానికి చెందిన నీత (35) నాచారం జాన్సన్ గ్రామర్ స్కూల్‌లో చదువుతున్న తన కుమార్తెను స్కూటీపై తీసుకువెళ్లి, తిరిగి ఇంటికి బయలుదేరింది. ఈ క్రమంలో నాచారం హెచ్‌ఎంటీ కమాన్ వద్దకు రాగానే గ్యాస్ సిలిండర్ లారీ ఢీకొట్టింది. దీనితో ఆమె లారీ చక్రాల కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. లారీ డ్రైవర్ నరేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు. పాఠశాల బస్సు రాకపోవడం వల్లే స్కూటీపై కుమార్తెను తీసుకొచ్చినట్లు తెలిసింది.

బ్యాంకు ఖాతాలివ్వండి.. కమీషన్లు పొందండి

సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

రోజువారీ కూలీలే టార్గెట్ చేస్తూ ఫోన్‌కాల్స్

హైదరాబాద్‌లో ఇద్దరు యువకులను టార్గెట్ చేసిన వైనం

సిటీబ్యూరో, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ): సైబర్‌నేరగాళ్లు బ్యాంకు ఖాతాల కోసం అమాయకులు, కార్మికులను సైతం టార్గెట్ చేస్తున్నారు. అమాయకులకు ఫోన్లు చేసి.. 'మీరు బ్యాంకు ఖాతా ఇవ్వండి.. అందులో డిపాజిట్ అయిన సొమ్ములో 1 నుంచి 10 శాతం వరకు కమీషన్ ఇస్తాం.. మాది సాఫ్ట్‌వేర్ సంస్థ.. గేమింగ్ కంపెనీ'.. అంటూ నమ్మిస్తూ ఖాతాదారులను ఆకర్షిస్తున్నారు. సైబర్‌నేరాల్లో నిందితులకు బ్యాంకు ఖాతాలే కీలకం. నేరగాడు ఎక్కడి నుంచైనా మెసేజ్ పంపిస్తాడు.. ఫోన్ చేస్తాడు.. కానీ, బ్యాంకు ఖాతా మాత్రం భారతదేశంలోనే ఉంటుంది. ఈ నేపథ్యంలో సూత్రధారులు విదేశాల్లో ఉంటూ బ్యాంకు ఖాతాల కోసం ఎక్కడికక్కడ కమీషన్ ఏజెంట్లను నియమించుకుంటున్నారు. ఈ కమీషన్ ఏజెంట్లు వివిధ కోణాల్లో అమాయకులకు వల వేస్తూ బ్యాంకు ఖాతాలు సేకరిస్తున్నారు. ఇందులో బ్యాంకు ఖాతాలు ఇచ్చినందుకు కొంత కమీషన్ తీసుకుంటున్నారు. ఇలా కమీషన్ కోసం కక్కుర్తి పడుతున్న కొందరు గుర్తు తెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతాలు అందిస్తూ.. సైబర్‌నేరాల్లో నిందితుల వరసలో నిలబడుతున్నారు.

కార్మికులకు ఫోన్ చేసి!

ఈశాన్య రాష్ట్రాలు, యూపీ, జమ్మూ కశ్మీర్, బీహర్, రాజస్థాన్, ఢిల్లీ, కర్ణాటక, కేరళ, ఏపీ, తెలంగాణ.. ఇలా అన్ని రాష్ట్రాల్లో సైబర్‌నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు అందించే కమీషన్ ఏజెంట్ ముఠాలు ఉన్నాయి. కేవలం ఖాతా తెరిచి ఇస్తే చాలు.. అందులో డిపాజిట్ అయ్యే సొమ్ములో 10 శాతం తీసుకొని మిగతా సొమ్ము మాకు ఇవ్వాలంటూ.. ఏజెంట్లు బ్యాంకు ఖాతాదారులను ఆశ్రయిస్తున్నారు. ఏజెంట్ల మాటలు నమ్మిన అమాయకులు కమీషన్ కోసం ఆశపడి జైలు పాలవుతున్నారు.

తాజా ఘటనలో..

ఇటీవల ఓల్డ్‌సిటీలో పెయింటింగ్ పనులు చేసుకునే ఇద్దరు సోదరులకు రాజస్థాన్, గుజరాత్ నుంచి గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేశారు. మాది సాఫ్ట్‌వేర్ సంస్థ.. గేమింగ్ సాఫ్ట్‌వేర్ రూపొందిస్తాం.. దేశ వ్యాప్తంగా గేమింగ్ సాఫ్ట్‌వేర్ వాడుతున్న వినియోగదారులు డబ్బులను బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేస్తారు.. మీరు బ్యాంకు ఖాతా ఇస్తే మీకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.. అంటూ ఫోన్ చేశారు. మీరు మా దగ్గరే ఉండండి.. మీరు గుజరాత్ రావడానికి విమానం టికెట్లు బుక్ చేస్తున్నాం.. మీ బ్యాంకు ఖాతాల చెక్ బుక్‌లు, ఏటీఎం కార్డులు తీసుకొని రావాలి.. అంటూ సూచించారు. ఈ క్రమంలోనే ఇద్దరు సోదరులు సైబర్‌నేరగాళ్లు చెప్పినట్లు గుజరాత్‌కు వెళ్లడంతో.. అక్కడ ఒక హోటల్లో రూమ్‌ను కేటాయించారు. వారిద్దరి బ్యాంకు ఖాతాల్లో రూ. 6 కోట్లు డిపాజిట్ అయ్యాయి. హోటల్‌లో ఉండగానే ఇంత డబ్బు డిపాజిట్ కావడంతో ఇద్దరు సోదరులు భయపడ్డారు. మీకేం కాదు.. అంటూ ఇద్దరు సోదరులకు సైబర్‌నేరగాళ్లు సూచించారు. అందులో రూ.6 లక్షల నగదు ఇచ్చి, మిగతాది ఖర్చుల కింద జమ అయ్యిందంటూ నచ్చజెప్పారు. అప్పటికే బ్యాంకు ఖాతాల్లోకి పెద్ద మొత్తంలో డబ్బులు డిపాజిట్ అవుతుండటంతో బ్యాంకు నుంచి ఫోన్ కూడా వచ్చింది. అయినా, సైబర్‌నేరగాళ్లు మాత్రం ఖాతాదారుల్లో ధైర్యం నింపుతూ.. మీకు ఏమీ కాదంటూ.. భరోసా ఇచ్చారు. మీకు భయమైతే మీరు వెళ్లిపోండి.. అంటూ ఇద్దరిని తిరిగి హైదరాబాద్‌కు పంపించారు. అయితే, గుజరాత్‌లో కేసు నమోదు కావడంతో ఇద్దరు బ్యాంకు ఖాతాదారులైన సోదరులను పోలీసులు అరెస్ట్ చేశారు. సైబర్‌నేరగాళ్లు ఇచ్చిన రూ. 6 లక్షల నగదు కోర్టు ఖర్చులకే వెచ్చించారు. ఈ విధంగా సైబర్‌నేరగాళ్లు అమాయకులను తమకు కావాల్సినట్లుగా వాడుకుంటున్నారు. కమీషన్లకు ఆశపడి బ్యాంకు ఖాతాలను ఇతరులకు ఇవ్వవద్దంటూ పోలీసులు సూచిస్తున్నారు.

వివరాలు వెల్లడిస్తున్న వైద్యుడు త్రిపాఠి

శిశువు కడుపులో సేఫ్టీ పీన్

ఖైరతాబాద్, సెప్టెంబర్ 18: సేఫ్టీ పిన్ మింగి.. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మూడు నెలల శిశువుకు వైద్యులు అత్యవసర చికిత్స నిర్వహించి ప్రాణాలు కాపాడారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్‌కు చెందిన సత్యనారాయణ, సౌజన్య దంపతుల మూడు నెలల కూతురు ప్రమాదవశాత్తు సేఫ్టీ పిన్‌ను నోట్లో పెట్టుకొని మింగేసింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బంజారాహిల్స్‌లోని అంకురా ఆస్పత్రికి తీసుకువచ్చారు. కన్సల్టెంట్ పీడియాట్రిక్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, హెపటాలజిస్ట్ డాక్టర్ పారిజాత్ రామ్ త్రిపాఠి వివిధ పరీక్షలు నిర్వహించి, కడుపులో లైనింగ్‌కు గుచ్చుకున్నట్లు గుర్తించారు. వెంటనే అత్యవసర ఎండోస్కోపి విధానంతో రెండు సెంటీమీటర్ల సేఫ్టీ పిన్నును తొలగించారు.

పోలీసు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సలహాదారుగా ఎంప రహీం

సిటీబ్యూరో, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర పోలీసు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సలహాదారుగా రిటైర్డ్ పోలీసు అధికారి మహమ్మద్ అబ్దుల్ రహీం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐక్యతతో గొప్ప విజయాలు సాధించవచ్చని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయోధ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి గాలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి.. ఇద్దరు గల్లంతు

ఒకరి మృతదేహం లభ్యం

మేడ్చల్, సెప్టెంబర్ 18: చెరువులో ఈతకు వెళ్లిన ఇద్దరు గల్లంతయ్యారు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన నెల్సన్ (35), దీప్ (29) గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ అర్కెలగూడ గ్రామ పరిధిలో ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్నారు. బుధవారం ఉదయం వీరిద్దరూ అర్కెల్‌గూడ పరిధిలో ఉన్న కోమటికుంటలో ఈత కొట్టేందుకు వెళ్లారు. చెరువులోకి దిగిన వీరు నీటి లోతులోకి వెళ్లి మునిగి గల్లంతయ్యారు. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వారు కోసం చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం వరకు ఒకరి మృతదేహం మాత్రమే లభించింది. మరో వ్యక్తి కోసం గాలిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

28న కూకట్‌పల్లి కోర్టులో లోక్ అదాలత్

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 18: కూకట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్‌లో ఈ నెల 28న లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల లీగల్ సర్వీస్ సంస్థ న్యాయాధికారి, మూడో అదనపు జిల్లా జడ్జి బి.తిరుపతి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయసేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ లోక్ అదాలత్‌లో 12 బెంచీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న అన్ని సివిల్ కేసులు, భార్యాభర్తల తగాదాలు, 498ఏ, డీవీసీ, మనీ రికవరీ, చెక్‌బౌన్స్ వంటి కేసులతో పాటు రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులను కూడా పరిష్కరించుకునే అవకాశం ఉన్నదన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని సూచించారు.

వెజిటేబుల్ కలెక్షన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న బ్యాంక్ చైర్మన్ రవీందర్‌రావు

వెజిటేబుల్ కలెక్షన్ సెంటర్ ప్రారంభం

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 18: రాష్ట్రంలో తొలి వెజిటేబుల్ కలెక్షన్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం గర్వంగా ఉన్నదని రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు తెలిపారు. బుధవారం ఫార్మ్ రైస్ వన్ ప్రాజెక్టులో భాగంగా ప్యాక్స్ శామీర్‌పేట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెజిటేబుల్ కలెక్షన్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రంగారెడ్డి డీసీ ఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి, నాబార్డ్ సీజీఎం సుశీల చింతల, టెస్కాబ్ సీజీఎం జ్యోతితో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. నష్టాలలో ఉన్న ఎఫ్‌ఎస్‌సీఎస్ శామీర్‌పేటను ప్రస్తుత అధ్యక్షుడు, పాలక వర్గం చేపట్టిన వినూత్న కార్యక్రమాలతో లాభాల బాటలో నడుస్తుందన్నారు.

కోర్టుకు హాజరైన మీడియా ప్రతినిధి మూర్తి

10 వేల సొంత పూచీకత్తుపై విడుదల

నిర్మాత జీవిత రాజశేఖర్ ఫిర్యాదుపై కేసు నమోదు

నాంపల్లి కోర్టులు, సెప్టెంబర్ 18(నమస్తే తెలంగాణ): ఓ మీడియా సంస్థ ప్రతినిధి డీహెచ్.వీఎస్ఎస్ఎన్ మూర్తిపై 17వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారెంట్ రీకాల్ కోసం (తొలగించేందుకు) బుధవారం ఆయన కోర్టుకు హాజరయ్యారు. 2018లో 509, 504 సెక్షన్ల కింద జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో కోర్టు విచారణకు హాజరుకాకపోవడంతో ఆయనపై కోర్టు వారెంట్ జారీ చేసింది. వారెంట్‌ను తొలగించాలని కోరుతూ అతడి తరపు న్యాయవాది కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. క్రమం తప్పకుండా కోర్టుకు హాజరు కావాలని సూచిస్తూ.. రూ.10వేల సొంత పూచీకత్తుపై వారెంట్‌ను తొలగిస్తూ మెజిస్ట్రేట్ భారతి ఉత్తర్వులు జారీ చేశారు. సినిమా ఇండస్ట్రీలో కాస్టింగ్ కౌచ్‌పై ఓ ప్రముఖ చానెల్‌లో జరిగిన డిబేట్‌లో తమపై తప్పుడు ఆరోపణలతో చర్చా గోష్ఠిని నిర్వహించారని పేర్కొంటూ ప్రముఖ నిర్మాత, నటీ జీవిత రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మూర్తితోపాటు సామాజిక కార్యకర్త, ప్రొటెక్షన్ ఆఫ్ ఉమెన్ (మహిళల రక్షణ సంస్థ) సభ్యురాలు సంధ్యారాణిపై కేసు నమోదైంది. ఇదిలా ఉండగా.. వాంగ్మూలం నమోదు కోసం ఈనెల 25న హాజరు కావాలని సూచిస్తూ జీవితకు కోర్టు సమన్లు జారీ చేసింది. నిందితుల తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది.. నిందితుల తరపు న్యాయవాదులు కూడా కోర్టుకు హాజరై కేసు విచారణలో పాల్గొనాలని సూచించింది.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT : VEMULAWADA

O.S. No. 159 of 2023

Between:

Munugoti Venkatamma & Another ...Plaintiffs.

AND

Kadapathri Rajagopal Rao & Others ...Defendants.

To,

Bandaru Rajeshwar Rao, S/o NarsingaRao, aged about 63 yrs, Occ. Agriculture, R/o H.No:1-5-997/3/1, Citizen Colony, Plot No.10, Hyderabad

Whereas the Plaintiffs named above filed the above Suit for Partition and Separate possession in respect of suit schedule property filed PLAINT UNDER ORDER VII rule 1 R/W Section 26 of C.P.C. against you. Whereas the summons/notice sent to you by the court several times and by post was returned un served, hence substitute service of summons/notice ordered against you.

Take summons/notice that the above O.S. in is stands posted to **04-10-2024** for your appearance and counter and in case you failed to appear by person or through an advocate on the said date at 10.30 A.M. before the court mentioned above, the matter will be heard and determined in accordance in law.

//By Order of the Court//

Sd/-**BUSARAPU SRINIVAS,**

Advocate,

Counsel for the Plaintiffs

ఉద్యోగ ప్రకటన

వైద్య ఆరోగ్య శాఖలో అవుట్ సోర్సింగ్ పద్ధతిపై పని చేయుటకు ప్రణయ్ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము.

పోస్టుల వివరాలు:

1) స్టాఫ్ నర్స్ (మేల్/ఫిమేల్), 2) ANMలు, 3) OT టెక్నీషియన్, 4) రేడియో గ్రాఫర్, 5) సిటీ టెక్నీషియన్, 6) ల్యాబ్ టెక్నీషియన్, 7) పైలట్ డ్రైవర్, 8) ఆఫీస్ సబ్ ఆర్డినేటర్

పై పోస్టులకు అర్హత కలిగిన జంట నగరాలు, రంగారెడ్డి జిల్లాకు చెందిన అభ్యర్థులు మాత్రమే పూర్తి బయోడేటా కాపీలను తేది: 20-09-2024 నుండి 21-09-2024 వరకు మాత్రమే ఈ క్రింది మెయిల్‌కు పంపించగలరు.

మెయిల్ ఐడి: ppranaymps@gmail.com

సదస్సు సావనీర్‌ను ఆవిష్కరించిన పరిశోధకులు

జీరో కర్బన ఉద్గారాలు లక్ష్యంగా పరిశోధనలు సాగాలి

సిటీబ్యూరో, సెప్టెంబర్ 18(నమస్తే తెలంగాణ): వాతావరణంలో జీరో కర్బన ఉద్గారాలు లక్ష్యంగా పరిశోధనలు సాగాలని, రసాయన రంగంలో అధునాతన సాంకేతికత సాయంతో కర్బన ఉద్గారాలను నిలువరించేలా అధ్యయనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు వక్తలు అన్నారు. ఐఐసీటీ వేదికగా క్యాటలిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, సీవో2 ఇండియా నెట్‌వర్క్, ఐఐసీటీ ఆధ్వర్యంలో ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ సస్టెనబులిటీ (సీఈఎస్ఎస్-2024) పేరిట జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథులుగా పలు పరిశోధన, విద్యాసంస్థల నిపుణులు పాల్గొన్నారు. ప్రధాన వక్తగా సీఎస్ఐఆర్-సీఎస్ఎంసీఆర్ఐ డైరెక్టర్ డా. ఎస్. కన్నన్ మాట్లాడుతూ.. పర్యావరణం ఎదుర్కొంటున్న ఎన్నో సవాళ్లకు సీఎస్ఐ ప్రతిరూపంగా నిలుస్తుందన్నారు. 2070 నాటికి జీరో ఎమిషన్ లక్ష్యాన్ని చేరుకునేలా ప్రతి ఒక్క కెమికల్ నిపుణులు కృషి చేయాలన్నారు. ఐఐసీటీ డైరెక్టర్ డా. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. వినూత్న ఆలోచనలను పంచుకోవడంలో, పరస్పర భాగస్వామ్య పరిశోధనలను ప్రోత్సహించడంలో ఈ సదస్సు ఎంతగానో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఐఐసీటీ చీఫ్ సైంటిస్ట్ డా. ఎన్ లింగయ్య, టీఐఎఫ్ఆర్ ముంబైకి చెందిన ప్రొ. వివేక్ పొలిశెట్టివార్, ముఖ్య అతిథులుగా రిఫైనరీ డైరెక్టర్ ఎంఎస్ భారతన్, ఐఐటీ రూర్కీ డైరెక్టర్ ప్రొ. కమల్ కిశోర్ పంత్, సీఎస్ఐఆర్ ల్యాబ్స్, ఐఐటీలు, ఐఐఎస్ఈ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీఎల్, ఎంఆర్‌పీఎల్, హెచ్‌పీ వంటి పబ్లిక్ సెక్టార్ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

మేడ్చల్‌లో రోడ్డు ప్రమాదం

భార్య మృతి.. భర్తకు గాయాలు

మేడ్చల్, సెప్టెంబర్ 18 : మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్య మరణించగా, భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్-ఎన్‌జేఆర్ నగర్‌లో నివాసముంటున్న మాధవరావు బుధవారం ఉదయం భార్య రత్నం (50)తో కలిసి ద్విచక్ర వాహనంపై వ్యక్తిగత పనుల నిమిత్తం కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీకి బయల్దేరాడు. 44వ నంబర్ జాతీయ రహదారిపైకి చేరుకొని.. చెక్‌పోస్టు వైపు వెళ్తుండగా మేడ్చల్ పీఎస్ పద్ద వెనుక నుంచి అతివేగంగా దూసుకొచ్చిన ఆర్ ఎంసీ వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో రత్నం ఆర్ ఎంసీ వాహనం చక్రాల కింద పడి నలిగిపోగా, మాధవ రావు కుడి కాలుకు తీవ్ర గాయమైంది. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో అక్క కళ్లెదుటే తమ్ముడు, తండ్రి చూస్తుండగానే కొడుకు మృతి చెందిన ఘటనలు మరవక ముందే.. బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదం మరో బంధాన్ని బలి తీసుకున్నదని స్థానికులు తెలిపారు.

22న బొటానికల్ గార్డెన్‌లో బర్డ్ వాక్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18: తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కొత్తగూడ బొటానికల్ గార్డెన్‌లో ఈనెల 22న బర్డ్స్ వాక్‌ను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ఎకో టూరిజం మేనేజర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి 9 వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు రూ.300 చెల్లించాలని, ఇతర వివరాలకు 949354 9399, 9346364583 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

హెచ్‌ఎండీఏ లేక్స్ ఓఎస్డీని తొలగించండి

సిటీబ్యూరో, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ): పదవీ విరమణ పొంది, కాంట్రాక్ట్ అధికారిగా హెచ్‌ఎండీఏ లేక్స్ ఓఎస్డీగా కొనసాగుతున్న కృష్ణారావును తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డికి లుబ్నా సార్వత్ ఫిర్యాదు చేశారు. అతడిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని, హెచ్ ఎండీఏ పరిధిలో చెరువులు, కుంటల దుస్థితికి ప్రధాన కారకుడంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆయన పదవీ కాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

జివాంజీ దీప్తికి అభినందనలు

పారిస్ పారాలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన జివాంజీ దీప్తితో పాటు కోచ్ నాగపురి రమేశ్‌ను బుధవారం హైదరాబాద్‌లో అభినందిస్తున్న హెడ్ డిజిటల్ కంపెనీ ప్రతినిధులు దీపక్, శ్రీనివాస్ తదితరులు..

ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వెంకటేశం

మహాసభను విజయవంతం చేయాలి

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 18: రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంలో పనిచేసే కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం డిమాండ్ చేశారు. ఈ నెల 22,23 తేదీల్లో కొత్తగూడెం పట్టణంలో నిర్వహించే యూనియన్ రాష్ట్ర మహాసభలకు డ్రైవర్లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఆ మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం వల్ల నష్టపోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లను ఆదుకునేందుకు ఏడాదికి రూ. 12,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ నగర అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి సి.హెచ్.జంగయ్య, ఉపాధ్యక్షుడు ఎండీ ఉమర్‌ఖాన్, సహాయ కార్యదర్శులు లతీఫ్, రవి తదితరులు పాల్గొన్నారు.

వామ్మో.. కొండచిలువ

బుధవారం ముషీరాబాద్ పటాస్ బస్తీ దాయర కమాన్ ముస్లిం కబరస్తాన్‌లో కొండ చిలువ (పాము) కనిపించి కలకలం సృష్టించింది. స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. ఆఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085 NT-331742

కేరళ ఆయుర్వేద పంచకర్మ

★శ్రీ రామాంజనేయ కేరళ ఆయుర్వేద పంచకర్మ, పటాన్ చెరు, స్పైన్ (వెన్నుపూస) సమస్యలు, డిస్క్ ప్రాబ్లమ్స్, పర్మినెంట్ క్యూర్ చేయబడును. సంప్ర: డా. సి.హెచ్.రావ్, ఫోన్: 9441279624. NT-331761

PACKERS & MOVERS



★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-332636

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618. NT-333108

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335055

BUSINESS OFFER

★మంచి ప్రాఫిట్‌గల బిజినెస్‌కి బిస్కెట్స్ & జనరల్ ఐటమ్స్ హోల్‌సేల్ చేయడానికి ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్స్ కావలెను. 8106734546. NT-332644

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 20/09 చార్‌ధామ్ 26 వేలు 12 క్షేత్రా; 06/11 కాశీ 16 వేలు 7 క్షేత్రా; 25/11 రామేశ్వరం 19 వేలు 25 క్షేత్రా; 20/11 కామాఖ్యా + ఖాశీ 13 క్షేత్రా 80 వేలు స్లీపర్ బస్సు. @ 9908844377. NT-336713

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715. NT-331743

PLOT FOR SALE



★DTCP Layout @ Nandiwanaparthy (Yacharam) 10,299/- per Sq.yd.; YDTA Layout Yadagirigutta 9,299/- per Sq.yd. Call for more Details: 9553147826. NT-325791

★సాగర్ హైవేలో 5 రకాల పండ్ల మొక్కలతో RRR రోడ్‌కిదగ్గరలో భూమి అమ్మబడును. ప్లాట్ సైజు: 605 గజాలు, 1210 గజాలు. వివరాలకు: 7989747927. NT-335052

WANTED

jobs Apply Now!

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, విఆర్ఎస్ మరియు ఎల్ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709. NT-336708

★ఇంట్లో ఇంటిపని, వంటపని చేయుటకు ''ఆంధ్ర ఆడ వంటమనిషి'' కావలెను. మంచి జీతం + ఫ్రీ ఫుడ్ + ఫ్రీ వసతి ఇవ్వబడును. ఫోన్: 9985168764. NT-331680

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో Sales & Door to Door మార్కెటింగ్ చేయడానికి Males & Females కావలెను. Quali: Inter, Degree. మంచి Salary + కమీషన్. Office: Uppal. 8341205679. NT-336719

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075